

హాకీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



అన్నమయ్య హాకీ నూతన కార్యవర్గ సభ్యులు

అన్నమయ్య హాకీ జిల్లా నూతన కార్యవర్గ సంఘం ఎన్నిక సోమవారం ఇండియన్ యుని యన్ క్లబ్ మదనపల్లెలో నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియను హాకీ ఆంధ్రప్రదేశ్ వారు 2011 స్పోర్ట్స్ కోడ్ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించామని ఆదేశించారు. ఈ నూతన కార్యవర్గం ఎంపికకు సీనియర్ అడ్వకేట్ జైనారాయణరెడ్డి, హాకీ ఆంధ్రప్రదేశ్ అబ్సర్వర్ పి.థామస్ పీటర్ ఎన్నికల అధికారిగా నియమించారు. నూతన ప్రెసిడెంట్‌గా పి.వి.ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌గా కామకోటి ప్రసాద్‌రావు, జిపి రాజు, సెక్రటరీగా సాయి శేఖర్, జనరల్ సెక్రటరిగా బి.శివ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీలుగా సి.జలజ, ఎస్.నౌషాద్, ట్రెజరర్‌గా పి.ప్రసాద్‌రెడ్డి ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సి.పవన్ కుమార్, ఎల్.హితేష్ రావు, హరినాథ్, బాబు, అడ్వైజర్‌గా కె.మనోహర్, భద్రయ్య, శివ శంకర్‌లను ఎన్నుకున్నారు.

గాంధీ మార్గం ప్రపంచానికే ఆదర్శం : 'గడికోట'


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, డిఆర్‌ఒ, అధికారులు

ప్రజాశక్తి - రాయచోటి

మహాత్మా గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ, జిల్లా అధికారులు, వివిధ ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 200 ఏళ్ల పాటు మన దేశాన్ని పరిపాలించిన బ్రిటీష్ వారు ఇంగ్లాండు దేశ రాజధాని లండన్‌లో విన్స్టన్ చర్చిల్ పక్కనే మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, దీనికి కారణం మహాత్మా గాంధీ అనుసరించిన అహింస, సత్యం, సత్యాగ్రహమార్గాలని తెలిపారు. మహాత్మా గాంధీ చూపించిన బాటలోనే ప్రజలందరూ నడవాలని సూచించారు. మహాత్మా గాంధీ సేవలను గుర్తించి ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 2ను అంతర్జాతీయ అహింస దినోత్సవంగా ప్రకటించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా ఏర్పాటు తర్వాత కలెక్టర్ గిరీష చొరవతో కలెక్టరేట్ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. డిఆర్‌ఒ సత్యనారాయణ మాట్లాడుతూ సత్యం, అహింసలను ప్రపంచానికి చాటిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ అని, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడలలో నడవాలన్నారు. గాంధీజీ చేసిన త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రమన్నారు. భారతదేశ పౌరులందరూ గాంధీజీ ఆశయాలను, ఆయన సిద్ధాంతాలను అనుసరించి సన్మార్గంలో నడవాలన్నారు. అంతకు మునుపు డిఆంఒ సత్యనారాయణ స్థానిక కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫయాజ్‌చైర్మన్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయభాస్కర్, మదనమోహన్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ మాఫియా

- అనారోగ్య బాధితుల నిలువు దోపిడీ
- మందుల పేరుతో దోచుకుంటున్న వైనం..
- దుకాణాలపై కొరవడిన పర్యవేక్షణ

ప్రజాశక్తి - రాయచోటి



సామాన్య మధ్యతరగతి ప్రజలు ఏదో ఒక అనారోగ్యంతో దవాఖానాకు వెళ్లి వైద్యులకు జ్వరం అన్న వెంటనే రక్త పరీక్ష, గల్ల పరీక్ష వంటివి చేయించుకుని రావాలంటూ సూచిస్తున్నారు. ఇలా రాయించడం వల్ల ఆ వైద్యునికి ద్వారా కొంత కమీషన్ కూడ వస్తుంది. ఇది ఇలా ఉంటే తీరా వైద్యం కోసం డాక్టర్ విలువైన మందులను రాసిచ్చి ఇది రెండు వారాలపాటు వాడాలంటూ రోగికి ఇస్తారు. జిల్లాల్లో 1,258 మందుల షాపులున్నాయి. రోగి మందుల దుకాణాలకు వెళ్తే అక్కడ మందులు ఇచ్చి మాత్రలు కత్తిరించి బిల్లు వేయకుండానే నోటి లెక్కలతో లెక్కలు వేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. వారు ఎంత చెప్పితే అంత చెల్లించి మందులు తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాశులు ఇవేమీ అడిగే పరిస్థితి లేదు. ఇలా చదువు రాని వారి నుండి ఇస్టారాజ్యంగా మెడికల్ మాఫియా పేరుతో పిస్తారాజ్యంగా మందులో రేట్లు పెంచి దోచుకుంటున్నారు. కొంతమంది ఏకంగా అనుమతులు లేకుండా వైద్యులే సొంతంగా మెడికల్ షాపులు పెట్టుకొని ఇంట్లో వారే ఆ మెడికల్ షాప్‌లో పనిచేస్తూ మరి దోచుకుంటున్న వైనం కూడా ఎక్కువగా ఉంది. మందుల షాపులో కచ్చితంగా బిఫార్మసీ చేసిన వారి సర్టిఫికెట్‌తో మందులు నిర్వహించాలి. కానీ పెత్తనం ఒకరిది అన్నట్లుగా బిఫార్మసీ పూర్తయిన మహిళ కానీ, అబ్బాయి కానీ వారి సర్టిఫికెట్లను తీసుకుని దుకాణం మందులు విక్రయాలు సాగిస్తున్నారు. మెడికల్ షాపులో ఇంటర్ ఫెయిల్ అయిన వారు కూడా పనిచేస్తూ డాక్టర్ ఇచ్చే ప్రిస్క్రిప్షన్ మందులు ఇస్తున్నారు. తక్కువ జీతానికి వచ్చే వారిని దుకాణాల్లో పెట్టుకొని వారి ద్వారా వ్యాపారాలు సాగిస్తున్నారు .ముఖ్యంగా మందుల షాపులో పనిచేసే వారు కచ్చితంగా బిఎస్‌సి సమాన విద్య పూర్తి చేసిన వారిని పెట్టుకోవాలి. అంతంతో చదువుకున్న వారిని ల్యాబ్ టెక్నీషియన్ సహాయకులుగా పెట్టుకొని డబ్బులు దండుకుంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం మందుల ధరల పట్టికను కచ్చితంగా ఆయా దుకాణాలు వద్ద పొందుపరచాల్సి ఉంది. ఏ ఒక్కరూ ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించిన పాపాన పోలేదు. రూపాయికి రూపాయి చొప్పున మందులమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి వారిపై సేల్ టాక్స్ అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుంటారు. జిల్లాలో వివిధ మండల, గ్రామీణ ప్రాంతాలలో కూడా రీజనల్ మెడికల్ ప్రాక్టీస్ అని బోర్డు పెట్టుకొని వైద్యం చేసేవారు ఎక్కువగా ఉన్నారు. అలాంటివారు వైద్య సేవలు చేస్తూ వారే సెలైన్ పెట్టడం, మందులు అమ్మడం, వంటివి కూడా చేస్తున్నారు. అటువంటి వారిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఔషధ తనిఖీ అధికారులు ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రెండేళ్ల కిందట కరోనా సమయంలో ప్రభుత్వ డాక్టర్లు పట్టించుకోని సమయాల్లో ఆర్‌ఎంపి వైద్యులు తాము నయం చేస్తామంటూ కరోనా బాధ్యతలు నుంచి లక్షల రూపాయలు దోచుకున్న వైనం కూడా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉంది. ఇప్పటికైనా జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మందులు షాపులపై ప్రత్యేక నిగా ఉంచి ధరల నియంత్రణకు కళ్లెం వేస్తారని స్థానికులు కోరుకుంటున్నారు. ఆర్‌ఎం వైద్యశాలలపైనా నిఘా ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

జిల్లాలో మందుల షాపులలో ఎవరైనా నకిలీ మందులు విక్రయించినా ఎంఆర్‌పి కంటే కంటే అధిక రేట్లు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. ఎంఆర్‌పి కంటే పది శాతం డిస్కౌంట్‌తో మందులు విక్రయించాలి. నాణ్యతమైన మందులు మాత్రమే అమ్మాలి. ఇంతవరకు అధిక రేట్లు వసూలు చేస్తున్నట్లు తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదు. అలాగే మందులు షాపులకు అనుమతులు తప్పనిసరి లేకపోతే లైసెన్సు రద్దు చేస్తాం. ఎవరైనా ఫిర్యాదు చేస్తే మందుల షాపులపై తగిన చర్య తీసుకుంటాం.



- ఎస్.జయరాములు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి, రాయచోటి.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి

- గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్


గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్వాడీలు

తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు మహాత్మ గాంధీ విగ్రహానికి ఆ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి వర్కర్స్ హెల్పర్స్‌తో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1975 అక్టోబర్ 2న మాతాశిశు సంరక్షణ కోసం అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఎంతో ప్రతిష్టత్మాకంగా ఐసిడిఎస్‌ను స్థాపించారని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్ కష్టపడి పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు విశేష సేవాలాందిస్తున్నారని పేర్కొన్నారు. మాతృ, శిశు మరణాల రేటు తగ్గిందని చెప్పారు. ఐసిడిఎస్ అధికా రులు అవార్డులు కూడా తీసుకున్నారని తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ తల్లి బిడ్డలకు పౌష్టికాహారం ఇవ్వడం, బిడ్డ గర్భస్థ దశ నుంచే మంచి పౌష్టికాహారం ఇస్తున్నారని పేర్కొన్నారు. మరో వైపు ప్రభుత్వం కొత్త కొత్త యాప్‌లు తీసుకొస్తూ అంగన్వాడీలను వేధింపులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తామే రేషన్‌కు వెళ్లి గుడ్లు, పాలు, వైఎస్ఆర్ కిట్ తీసుకొని ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో లబ్ధిదారుల ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాలని లేకపోతే మెమోలు ఇస్తామని బెరిదిస్తున్నారని వాపోయారు. ఒకటవ తేదీ వచ్చినా జీతం రాలేదని పేర్కొన్నారు. పైగా చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. రాయచోటి ప్రాజెక్ట్‌లో సంబేపల్లి మండలం దేవపట్ల, శెట్టిపల్లి సెక్టార్‌లకు 2022 ఆగస్టు నెలకు సంబంధించిన జీతం ఇంతవరకూ పడలేదని వాపోయారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గోడును చెప్పుకోవడానికి వచ్చామని చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడీలు బంగారు పాప, విజయ, అరుణ, హాజీరా నసీబజాన్, సుబ్బమ్మ, కవిత, జ్యోతి, సునీత పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సుగవాసి ప్రసాద్‌బాబు

అక్రమ కేసులు నిలబడవు :'సుగవాసి'

ప్రజాశక్తి - రాయచోటి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు నిలబడవని టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు, నియోజకవర్గ టిడిపి నాయకులు సుగువాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. సోమవారం చంద్రబాబు, భువనేశ్వరి ఆదేశానుసారం ఢిల్లీలో లోకేష్‌కు మద్దతుగా సత్యమేవ జయతే పేరుతో ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో గాలివీడు రోడ్లను టిడిపి పార్టీ కార్యాలయంలో ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. గాంధీ జయంతి సదర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించి దీక్షను ప్రారంభించారు. సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ నిప్పుకు చెద పట్టనట్టే చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ, అవినీతి కేసులు నిలబడవన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ విధానాలతో చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు ఆపాదించి రాక్షస ఆనందం పొందుతున్నా డు అన్నారు. తమ నాయకునిపై ఎన్ని అక్రమ కేసులు బానాయించిన నిజాయితీగా బయటకు రావడం ఖాయమన్నారు. రాబోవు ఎన్నికలలో గెలిచి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం తథ్యం అంటూ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమానికి బంగారు షాప్ యాజమానుల సంఘం, రాయచోటి నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు నిరాహార దీక్ష శిబిరం వద్దకు వచ్చి తమ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ రహీమ్ మాము, మయానా ఇర్షాద్ ఖాన్, కుదాహఫీజ్ మునాఫ్,వెల్డింగ్ రఫీ,కూరగారాల వ్యాపారస్తులు మదర్, బంగారు షాపు యజమానులు సుగవాసి జానకి రామ్, పెంజూరి రమేష్ బాబు, కటారు శివ, వరిగ రామంజి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్ర బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్ కుమార్, చిన్నబ్బి, నారాయణ,మన్నూరు రాజశేఖర్, బడిశెట్టి రవి, శరత్, కోటి, మన్నేరు రామాంజనేయులు పాల్గొన్నారు.

ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోండి

ప్రజాశక్తి- రాయచోటి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రామ, వార్డు సచివాలయాలు, సిఎస్‌సి సెంటర్లను సంప్రదించి అసంఘటిత రంగాల కార్మికులు ఇ-శ్రమ్ పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి డి.వి.రంగరాజు తెలిపారు. సోమవారం జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రతా పథకం కింద ఆహార దినుసులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. పిఎం-ఎస్‌వైఎం. పథకం కింద పెన్షన్, ఇతర ప్రభుత్వ స్కీములు పొందడానికి ఈ పోర్టల్‌లో వివరాలు తప్పని సరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలు నమోదు చేసుకున్న కార్మికులకు ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా యూనివర్సల్ అకౌంట్ నెంబర్ కేటాయించబడుతుందని వివరించారు. పథకం కింద ఆహార భద్రత, ప్రమాదవశాత్తు మరణించిన పూర్తి అంగవైకల్యం సంభవించిన రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు.

అవినీతి సొమ్మును జమ చేయాలి

ప్రజాశక్తి - కడప

ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అవినీతి ద్వారా సంపాదించిన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని వైసిపి ఎస్‌సి విభాగం జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ కూడలిలో పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆర్. చెన్నయ్య, ఎం. సుబ్బారెడ్డి, కే. బాబు, డివిజన్ ఇంచార్జ్ లు బండి ప్రసాద్, మేసా ప్రసాద్, వీరారెడ్డి, ఆర్‌వి రమణ, కె.రాజశేఖర్ రెడ్డి, ఎ.బాలకృష్ణారెడ్డి, త్యాగరాజు, పార్టీ నాయకులు మునిశేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జాషువా, షఫీ ఉల్లా, మనోజ్, విజయ కుమారి పాల్గొన్నారు.

రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న వైసిపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రతిరోజు హింసను ప్రేరేపించి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న వైసిపికి గాంధీ జయంతి చేసే అర్హత లేదని మున్సిపాలిటీ పరిధిలోని బి.కె.పలి కాలనీలలో సౌకర్యాల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న పట్టించుకోలేదని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ ఆరోపించారు. బి.కె.పల్లిలో ఇంటికి మంచినీటి సౌకర్యం, రోడ్లు, మురికి నీటి కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని గాంధీ విగ్రహం ఎదుట జనసేన పార్టీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన చేపట్టారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి మున్సిపల్ కమిషనర్ ప్రమీలకు వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ బి.కె.పల్లిలో మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని, ఇంటింటికి మంచినీరు సరఫరా చేయాలని, వీధులలో సిమెంటు రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పలుమార్లు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినా సమస్యలు పరిష్కారానికి మాత్రం చొరవ చూపడం లేదని ఆరోపించారు. బి.కె.పల్లిలో పాలకుల వైఫల్యం కన్నులకు కట్టినట్లు కనిపిస్తోందన్నారు. పరిష్కారం చూపడం లేదని గాంధీజీ మీరైనా ఈ పాలకులకు కనువిప్పు కలిగించాలని కోరారు. ఈనెల 15వ తేదీ లోపు బీజేపల్లిలో రోడ్లు కాలువలు పనులు ప్రారంభించక పోతే 16వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుంచి బికేపల్లిలోని సమస్యల పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శంకర్ రాయల్, సునీత, శ్రీనాథ్, బికె.పల్లి నాయకులు ఆఫీసర్ సెమి, నాగేంద్ర, దేవేంద్ర, ప్రజలు పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జనసేన నాయకులు

భూ సమస్యలు పరిష్కరించాలని

డిసెంబర్ 4న చలో ఢిల్లీ

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి- కడప అర్బన్


సంతకాల సేకరణ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు

సామాజిక హక్కులు, ఆర్థిక భూమి సమస్యలు 21 డిమాండ్ల పరిష్కారం కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కోటి సంతకాలతో విజ్ఞాపన పత్రం ఇవ్వడంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రం జ్యోతిరావు పూలే సర్కిల్లో సంతకాల సేకరణను ప్రజా సంఘాల నాయకులు ప్రారం భించారు. ఈ సందర్భంగా భూపోరాట సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బి.నారాయణ, రాయలసీమ మాల మహానాడు హ్యూమన్ రైట్ జిల్లా కన్వీనర్ జె,వి రమణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఫోరం నాయ కులు అలీ ఖాన్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితులపై దాడులు, అత్యా చారాలు, మానభంగాలు జరుగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. మణిపూర్‌లో మనువాదుల చేతుల్లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయటం యావత్ భారతదేశాన్ని తలదించుకునేలా చేసిందని తెలిపారు. ఇంత జరిగినా మతోన్మాద ప్రధానమంత్రి మోడీ పల్లెత్తు మాట మాట్లాడకపోవడం బాధాకరమని చెప్పారు. దాడులు చేసిన వారికి రక్షణ కల్పించడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేసిందని రిజర్వే షన్లను అమలు జరపకుండా అనేక ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. మనువాద భావజాలాన్ని అమలు జరిపి లౌకిక రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతుందని ఆరోపించారు. దళితుల హక్కు లను పాలక పక్షాలు హరించి వేస్తున్నాయని తెలి పారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా దళితులకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శివకుమార్, వి. అన్వేష్ మాట్లాడుతూ దళిత హక్కులు సామాజిక ఆర్థిక భూమి సమస్యల పరిష్కారం కోసంతో పాటు 21 డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఉద్యమం చేపడుతున్నాయని చెప్పారు. జిల్లా కేంద్రంలో ప్రారంభించిన సంతకాల సేకరణ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో కొనసాగించి రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి రాష్ట్రపతి కి అందజేయను ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఐ.యన్. సుబ్బమ్మ, బిసి మహాసభ జిల్లా నాయకులు అవ్వారు మల్లికార్జున, బిఎస్‌పి జిల్లా నాయకులు గుర్రప్ప, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి ప్రసాద్, ఎరుకుల హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, రిపబ్లిక్ పార్టీ నాయకులు నర్సింహులు, ఆర్ఎస్‌పి సుబ్బరాయుడు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు జైవర్ధన్, జై భారత్ జై. స్వరాజ్యం పార్టీ నాయకులు సంగటి మనోహర్, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు పాపిరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్, నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, శ్రామిక మహిళ సంఘం నాయకురాలు రాజమణి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, ఐఓసీ కార్మిక సంఘం నాయకులు వీరారెడ్డి, శ్రీనివాసులు, హైకోర్టు అడ్వకేట్ అమీన్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ నాయకులు నారాయణరెడ్డి, లోక్ సత్తా పార్టీ దేవర కృష్ణ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మాజీ జిల్లా కార్యదర్శి జితేంద్ర పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ఎన్ఐఎ సోదాలు

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాగమణి

ప్రొద్దుటూరులో సోమవారం కేంద్ర దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోదాలు నిర్వహించింది. 2020లో జరిగిన ఓ కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం పట్టణంలోని ఓ విలేకరి (ప్రజాశక్తి కాదు) ఇంట్లో సోదాలు నిర్వహించింది. ఇంట్లో ఉన్న విప్లవ సాహిత్యంకు సంబంధించిన నాలుగు పుస్తకాలు, రూ.12.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరి భార్య నాగమణిని విచారించారు.

సమాజ సంక్షేమం గురించి మాట్లాడడం నేరమా

సమాజం బాగు గురించి ఆలోచించి సమాజ సంక్షేమం గురించి మాట్లాడడం నేరమా అని సోమవారం కేంద్ర దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) విచారణకు గురైన నాగమణి ప్రశ్నించారు. ఎన్ఐఎ తన గృహంలో సోదాలు నిర్వహించిన నేపథ్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు 2020లోని ఓ కేసుకు సంబంధించి ఎన్ఐఎ పోలీసులు తెల్లవారుజామున ఇంటి సభ్యులను భయభ్రాంతులక గురిచేస్తూ సర్చ్‌వారంట్‌తో తన ఇంట్లో సోదాలు నిర్వహించారన్నారు. ఇంటిలోని వృద్ధులను, పసిపిల్లలను భయానికి గురిచేశారన్నారు. కులనిర్మూలన, విరసం సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలతో పాటు ఇంట్లో ఉన్న రూ.12.50 లక్షల నగదును తీసుకెళ్లారన్నారు. తన అత్తకు వారి పుట్టింటివారు పసుపు కుంకుమ కింద ఇచ్చిన స్థలాన్ని అమ్మగా వచ్చిన నగదును తీసుకెళ్లారన్నారు. అనారోగ్యంతో ఉన్న అత్తమామ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం, కుటుంబ అవసరాల నిమిత్తం దాచి ఉంచిన నగదును తీసుకెళ్లారన్నారు. తాను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న విషయం వారికి తెలిపినా తన ఫోన్‌ను తీసుకెళ్లారన్నారు. తాము చట్టబద్ధంగా జీవిస్తున్నప్పటికీ చట్టవిరుద్ధంగా వ్యవహరించి ఇంటిలోని నగదును తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టార్జితాన్ని కోర్టుకొచ్చి తీసుకోండి అని చెప్పడం ఏంటని ఆమె ప్రశ్నించారు. నంబర్‌ప్లేట్‌లేని వాహనాల్లో వారొచ్చినట్లు తెలిపారు. ఇంటి ఖర్చుల నిమిత్తం డబ్బులు దాచిపెట్టుకోవడం నేరమా అని ప్రశ్నించారు. విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ 2018లోని ఓ కుట్ర కేసులో 16 మందిని ఎలాంటి విచారణ లేకుండా జైల్లో ఉంచారన్నారు. చట్టవ్యతిరేకకార్యకలాపాల నిరోధకచట్టం తీసుకొచ్చి ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ కేవలం ఆరోపణల మీదనే జైల్లో ఉంచుతున్నారన్నారు. సమాజంలో శ్మశాననిశ్శబ్దాన్ని తీసుకొచ్చేందుకు ఇలాంటి పరిస్థితిని సృష్టించారన్నారు. ప్రజాస్వామ్యరాజ్యంలో ఇలాంటివి చెల్లవన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి

ప్రజాశక్తి - కడప

మనం నివసిస్తున్న, మన చుట్టూ పక్క ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా అన్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి శ్రీదేవి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎం. ప్రదీప్ కుమార్ అన్నారు. సోమవారం డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీనబాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రసూన, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ భార్గవి, ఎక్సైజ్ కోర్టు జడ్జి హేమ స్రవంతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.వెంకట కృష్ణ, బార్ ప్రెసిడెంట్ జీ.వి. రాఘవరెడ్డి, న్యాయవాదులు, ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ భాస్కర్, కోర్టు మేనేజర్ గణపతి, సూపరిండెంట్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


కోర్టు ఆవరణంలో శుభ్రం చేస్తున్న జడ్జి, సిబ్బంది



ఆర్థిక సాయం అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి

అభాగ్యులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఓబులవారిపల్లి

మండలం లో మంగంపేట పంచాయతీ కపుపల్లి దళితవాడకు చెందిన నోపిన నర్సింహులకు తల గాయం కావడంతో చికిత్స కోసం ముక్కా ఫౌండేషన్ తరపున యువనాయకుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి రూ.25వేలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఆయ్యవారిపల్లి గ్రామానికి చెందిన జడ్డ పెంచలయ్య అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని రూ.25వేలు ఆర్థిక సాయం చేశారు. తిరిగి కోలుకునేంత వరకు వైద్యసహాయం అందిస్తానని, అన్ని విధాల ఆదుకుంటానని, ధైర్యంగా ఉండాలని భరోసా నిచ్చారు. కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, ముక్కావారిపల్లి సర్పంచ్ అరవింద్‌రెడ్డి, విగ్రహాల అన్నదొరై, చిట్వేల్ రంగనాథ, వెంకటసుబ్బమ్మ, నారాయణమ్మ పాల్గొన్నారు.



కోర్టు ఆవరణంలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న జడ్జి కె.లత

కోర్టులో స్వచ్ఛత హీ సేవ

ప్రజాశక్తి-నందలూరు

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా హైకోర్టు ఆదేశాలు మేరకు సోమవారం జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి కె.లత ఆధ్వర్యంలో కోర్టు ఆవరణంలో పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు, న్యాయవాదులు సుబ్బరామయ్య, పోలీసులు, కోర్టుసిబ్బంది పిచిలేటి, పాటకర్త సిబ్బంది పాల్గొన్నారు.

బాలాంజనేయులుకు ఏపిజె అబ్దుల్‌కలాం అవార్డు

ప్రజాశక్తి-నందలూరు



అవార్డును అందుకుంటున్న బాలాంజనేయులు

మండల వాసి అఖిల భారతీయ ఆయ్యపుర్వ ప్రచారసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏసుగుల బాలాంజనేయులుకు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వారి ప్రతిష్టాత్మక అవార్డు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరించింది. ఆది వారం కేరళ లోని అలువలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, కేరళ జర్నలిస్ట్ యూనియన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ సదస్సులో కేరళ రాష్ట్ర పరిశ్రమలు, న్యాయశాఖ మంత్రి పి.రాజీవ్ అవార్డు గ్రహీత ఏసుగుల బాలాంజనేయులకు శాలువాకప్పి జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఐజెయు అధ్యక్షుడు వినోద్‌కుమార్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో విశేషమైన సేవలందించిన వారిని ఎంపికచేసి వారికి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరించినట్లు తెలిపారు.

మల్లయ్యకొండపై భక్తుల సందడి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లె మండల సమీపంలోని మల్లయ్య కొండ లో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. భక్తులకు పూజారి ఈశ్వరప్ప మల్లికార్జునస్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలను నిర్వహించారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయానికి సమీపంలోని గౌరమ్మగుడిలో సోమ వారం మహిళలు పెద్ద ఎత్తున సంతాన ప్రాప్తి కోసం అమ్మవారి సన్నిధిలో సాష్టాంగ నమస్కారం తో వరపడ్డారు. ఉదయం గౌరీ మాత ఆలయం అర్చకులు శేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

నందలూరు: స్థానిక నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అరవపల్లి గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొంటారని అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జడ్‌పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. **కలకడ:** జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం కే బాటవారిపల్లెలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. బాటవారిపల్లెలో నిర్వహించే జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.మండలంలోని మండల స్థాయి అధికా రులు ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన సూచించారు. **గాలివీడు :** వెలిగల్లు హెల్త్ క్లినిక్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నలుగురు వైద్యులు అందుబాటులు ఉంటారని, ఉచితంగా పరీక్షలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అని పేర్కొన్నారు.

అవినీతి, అక్రమాలపై విచారించాలి

పులివెందుల రూరల్: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం శ్రీ గండి వీరాంజనేయ స్వామి సన్నిధిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారించాలని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గండి వీరాంజనేయస్వామి దేవస్థానంలో అనేక అక్రమాలు, అవినీతి చోటు చేసుకుంటున్నాయని, భక్తులకు సౌకర్యాలను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎంపిడిఒ స్థాయిగల అధికారిని ఇఒగా నియమించారన్నారు. ఇటీవల ఇక్కడ పనిచేసే అయిదుగురు రెగ్యులర్ ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తే, నెల రోజులకే వీరంతా మళ్లీ డిప్యూటేషన్‌పై ఇక్కడికి వచ్చారన్నారు. కార్యనిర్వాహణాధికారి తన విధులను నిర్వర్తించడంలో ఒక అధికారిగా కాకుండా, రాజకీయ నాయకుడిగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. దీనిపై దేవదాయశాఖ ముఖ్యకార్యదర్శికి కూడా ఫిర్యాదు పంపామన్నారు.

విత్తన విక్రయాలపై నిఘా ఏదీ..?

దువ్వూరు :ఇటీవల వర్షాలు కురవడంతో దువ్వూరు మండలంలో రైతులు విత్తన సాగుకు సిద్ధమవుతున్నారు. దీన్ని ఆసరా తీసుకొని ప్రయివేట్ విత్తన వ్యాపారస్తులు ఇష్టం వచ్చిన రీతిలో అనుమతి లేని విత్తనాలను విక్రయి స్తున్నారనే ఆరోపణలున్నాయి. వీటిపై నిఘా లేకపోవడంతో ఇదే అదునుగా వ్యాపారస్తులు రైతులను దోచుకుంటున్నారనే ఆరోపనలున్నాయి. ఎక్కడైనా విత్తనాలు విక్రయించాలంటే వారికి విత్తనాల లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. విత్తనాలు విక్రయించిన రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి. రైతులకు బిల్లులు ఇవ్వడం లేదు. లైసెన్సు ఉన్న పలువురు వ్యాపారస్తులు బ్రాండెడ్ కంపెనీలు విక్రయించాల్సి ఉంది. అలా కాకుండా కిలోల ప్రకారం లూజుగా విక్రయాలులు చేస్తున్నారు. దీనిపై వ్యవసాయ శాఖ పట్టించు కోవడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు రైతు లకు నాణ్యమైన విత్తనాలు అందించేలా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



పీలేరులో మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్య వైశ్యులు

ప్రజాశక్తి-కొత్తకోట

మహాత్మాగాంధీ జయంతి వేడుకలను నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం కమిషనర్ పిఆర్ మనోహర్ ఆదేశాల మేరకు ఘనంగా జరుపుకున్నారు .ఇందులో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కలకడ:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానిక ఎంపిపి శ్రీదేవిరవికుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాటవారిపల్లి సచివా లయంలో గ్రామసభ ఎంపిపి ఆధ్వర్యంలో జరిగింది ఈ గ్రామ సభలో వివిధ పనులను గుర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ షబానాభాను, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, సచివాలయం సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్ షమీం, ఫీల్డ్ అసిస్టెంట్లు వేణు, వాలంటీర్స్ పాల్గొన్నారు. **పోలీస్ స్టేషన్‌లో..** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిఐ నాగేంద్ర, ఎఎస్‌ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు నాగరాజ, రమేష్‌బాబు, హరిబాబు, పోలీసులు లక్ష్మీనారాయణ, ముత్యాలయ్య ,ప్రతాప్ ,మహిళా పోలీస్ శోభారాణి పాల్గొన్నారు. **నందలూరు :** మండలములోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పంచాయితీ సర్కిల్లో జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో గాంధీజీ 154వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బస్టాండు వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహానికి డా. అరిగె రాంప్రసాద్ పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి నాయకులు హిమగిరి నాథ్ యాదవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు యంబలూరు నరసింహస్వామి, హెచ్.నాగరాజారావు, వేపగుంట సామ్రాస్, కమల్‌బాషా, అజమత్‌అలీ, గురుప్రసాద్, కె.గంగిరెడ్డి, కె. శ్రీనివాసులు, గుండ్లూరు సుబ్రహ్మణ్యం, కాయల గిరిబాబు, బెస్త సుబ్రహ్మణ్యం, టి. పెంచలయ్య, సివి నరసింహులు, వి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.**రాజంపేట :** జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ 154 వా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి, పార్లమెంట్ ఇన్‌ఛార్జి సయ్యద్ ముకరం చాన్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన వీర మహిళ జడ్డా శిరీష, నాయకులు భాస్కర పంతులు, కత్తి సుబ్బరాయుడు, గురువుగారు వాసు, ఈశ్వర్, వెంకటయ్య, ఆచారి, చౌడయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, రాఘవ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. గాంధీ మహాత్ముడు కలలుగన్న ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి పౌరుడు సంసిద్ధం కావాలని మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు పేర్కొన్నారు. మాజీ డిఆర్‌డిఎ రాష్ట్ర అధికారి యల్లటూరు శ్రీనివాసరాజు ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్‌శాస్త్రి జయంతిని పురస్కరించుకొని సోమవారం శ్రీనివాసరాజు కార్యాలయంలో సోదరుడు శివరామరాజు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గురువి గారి వాసు, సుంకేసుల చౌడయ్య, కందుకూరి రాఘవ రాయల్, సాయి, హరీష్, నందు, సుమన్, గోవర్ధన్, సాయి రాజు, వెంకటేష్ రాయల్, హరి, నారాయణ మౌలా, భాస్కర్, రాజా ఆచారి, దర్బార్, వెంకటేష్, సుబ్బు, ఆదినారాయణ, తిరుపాలు, రమేష్, రవి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** స్థానిక చరిత్రాత్మక బెసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది కళాశాలలోని బెసెంట్ హాలులో సమావేశమై గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వతంత్ర ఉద్య మంలో వారి నిస్వార్థమైన సేవలను స్మరించు కున్నారు. కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ సి.ఎస్. శైలజ, వెంకట శివారెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. **మిట్స్ ఆధ్వర్యంలో:** మదనపల్లె సమీపం లో గల మదనపల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. **గోల్డెన్ వ్యాలీ ఆధ్వర్యంలో:** మదనపల్లి సమీపంలోని అంగళ్లు గోల్డెన్ వ్యాలి కళాశాల నందు గాంధీజీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోల్డెన్ వాలి విద్యా సంస్థల అధినేత శ ఎన్. వి.రమణారెడ్డి మాట్లాడుతూ గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి నినాదాలు భావజాలాలను వివరిస్తూ గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి గారు దేశానికి చేసిన మేలు గురించి చెప్పారు. **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో:** మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్. రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి , డాక్టర్ ఎస్. కె. బాష, మీనా కుమారి, కార్యకర్తలు పాల్గొన్నారు. **జిల్లా ఆసుపత్రిలో:** స్థానిక జిల్లా ఆస్పత్రి నందు గాంధీ జయంతి సందర్భంగా ఇన్చార్జి మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ జ్ఞానేశ్వర్, ఇన్‌ఛార్జి ఆర్‌ఎంఒ డాక్టర్ కెవి సరస్వతమ్మ, నర్సింగ్ సూపర్నెంట్ నాగశ్రీ, హెడ్ సిస్టర్స్ వరలక్ష్మి, జయప్రద, అసిస్టెంట్ ఆజాద్, ఆసుపత్రి నర్సులు మరియు పారా మెడికల్ సిబ్బందిచే ఘనంగా నిర్వహించారు.**పుల్లంపేట :** మండల కేంద్రంలోని సచివాలయం నందు స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత 154వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జాతిపితకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ నారాయణ, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.**గాలివీడు :** స్థానిక జిల్లా సాంఘీక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్‌హుస్సేన్ మండలంలో ప్రభుత్వ బాలుర వసతి గృహంలో తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు. **ములకలచెరువు :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండ లంలోని గ్రామపంచాయతీలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రహమత్‌బీ, ఆయిషాచాంద్ బాషా, ఉప సర్పంచ్ నాగవేణి సురేష్, సచివాలయ కన్వీనర్‌రెడ్డి మౌలాలి, సెక్రటరీ ఇబ్రహీం, వెల్ఫేర్ ఆఫీసర్ సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండల ప్రత్యేక ఆహ్వానితులు డి.చిన్నరెడ్డి, వైస్ ఎంపిపి కరీంలు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎంపిడిఒ కార్యాల యంలో గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటి ముంగిటికే ప్రభుత్వ పాలన అందించిన ఘనత వైసిపి దేనన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎంఇఒ త్యాగ రాజు, ఎఒ ఆనంద్‌కుమార్, మండల కో-ఆప్షన్స్ సభ్యుడు జమాల్‌బాషా, ఆర్‌బికె చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, బాలకృ ష్ణారెడ్డి, రమణారెడ్డి, కోటిరెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.



కలకడ : గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపిపి



మదనపల్లి : మిట్స్‌లో గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

చంద్రబాబుకు మద్దతుగా నిరసన దీక్షలు



మదనపల్లి : అరగుండు కొట్టించుకొని నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా పార్టీ పిలుపుమేరకు మదనపల్లి నియోజ కవర్గం, నిమ్మనపల్లి మండలం బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, టిడిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్‌రావు, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి మునిరత్నం ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు నిరాహార దీక్షను చేపట్టారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి మీడియా కోఆర్డినేటర్ రాజన్న, మాజీ జెడ్పిటిసి అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, మల్లికార్జున, రాజంపేట పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ, ప్రమీల, గోపన్నగారి శంకర, తవళం సర్పంచ్ రెడ్డప్ప, టిడిపి నాయకులు శ్రీపతి, లక్ష్మన్న, రెడ్డన్న, జయన్న, శశిధర్ రెడ్డి, శ్రీనివాసులు, మహేశ్వర్ రెడ్డి, విద్యాసాగర్, రాజశేఖర్, రమణ పాల్గొన్నారు. **కలికిరి :** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గాంధీజీ స్ఫూర్తితో వైసిపి ప్రభుత్వం పై శాంతియుతంగా పోరాడదామని టిడిపి నాయకులకు మండల అధ్యక్షుడు నిజా ముద్దీన్ పిలుపునిచ్చారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని అమర్నాద్‌రెడ్డి భవనం నందు టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, కే వెంకటరమణారెడ్డి, ధరణి సత్యారెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, పీలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు అగస్తీశ్వర్, శ్రీనివాస్ వర్మ, బయన్న, వెంకటరమణ, కృష్ణ, మోహన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **పీలేరు:** టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పీలేరు టిడిపి శ్రేణులు నిరాహార దీక్ష నిర్వహించారు. స్థానిక తిరుపతి రోడ్డులోని టిడిపి కార్యాలయం ఎదుట రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శి కోటపల్లి బాబురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ వారణాసి శ్రీకాంత్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా శిబిరం చేపట్టారు. శిబిరంలో మాజీ జడ్‌పిటిసి డాక్టర్ మల్లెల రెడ్డిబాషా, ఎల్లల రెడ్డెప్పరెడ్డి, పసుపులేటి లక్ష్మీకర, నల్లారి రియాజ్, అమర్నాథ్‌రెడ్డి, పురం రామ్మూర్తి, షౌకత్, శ్రీనాథ్‌రెడ్డి, నఫీస్, సుభాష్, బాబ్జి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాధన, సుబద్రమ్మ, రమాదేవి, పురం రెడ్డెమ్మ, లక్ష్మీకాంతమ్మ, అనూరాధ పాల్గొన్నారు.**రాజంపేట అర్బన్ :** చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల రాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా రాజంపేట పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.దీక్షా శిబిరంలో పార్టీ ఇన్‌ఛార్జి సీనియర్ న్యాయవాది చెంగాల్‌రాయుడు, కృష్ణకు మార్, వెంకటసుబ్బయ్య, నాగ సుధాకర్‌రెడ్డి, బాసినెని రమేష్, ప్రభాకర్ నాయుడు, చంద్ర శేఖర్, పెంచలయ్య, అక్షయ కుమార్, ప్రేమ కుమార్, సూర్య చైతన్య పాల్గొన్నారు.**మదనపల్లె అర్బన్:** స్థానిక టిడిపి కార్యాలయం ఎదుట నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే 19వ రోజుకు చేరుకున్నాయి.గాంధీ జయంతి సందర్భంగా సత్యమేవ జయతే దీక్ష ఒక్క రోజు పూర్తిగా నిరాహార దీక్షను నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుకు మద్దతుగా అరగుండు కొట్టించు కొంని నిరసన తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కలికిరి

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రహీముల్లా పేర్కొన్నారు.కలికిరి క్రాస్ రోడ్డు వద్ద యువకులు, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధ ర్భముగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతము అతి వేగం వల తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి, అనేక మంది వికలాంగులు మారుతున్నారని, మరికొంత మంది మృత్యువాత పడుతున్నారని అన్నారు. విధిగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, వాహనాలను నడిపేటపుడు హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలన్నారు. అతివేగంగా, మద్యం సేవించి వాహనములను నడుపరాదని, ప్రమాదములు జరగకుండా అన్ని జాగ్రత్తలను తీసుకోవాలని సూచించినారు. అధిగ శబ్దాలను కలిగించే సైలెన్సర్ లను బిగుంచుకొని ప్రజలకు ఇబ్బంది కలిగించే విధముగా ప్రవర్తించకూడదన్నారు. రోడ్డు నియమ నిబంధనలను పాటించని వారిపై కటిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించినారు. కార్యక్రమములో కలికిరి పట్టణ యువకులు, విధ్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



యువతకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రహీముల్లా



బారికేడ్లను సిద్ధం చేయిస్తున్న పోలీసులు

బారికేడ్ల ఏర్పాటుకు సహకారం

ప్రజాశక్తి-గాలివీడు

పట్టణంలో ట్రాఫిక్ సమస్య దృష్ట్యా మెడికల్ షాప్ యూనియన్ ఆధ్వర్యంలో బారికేడ్ల ఏర్పాటుకు సహకారం అందించారని ఎస్ఐ వెంకటశివకుమార్ పేర్కొన్నారు. గుర్రాలమిట్ట క్రాస్, గేటు సర్కిల్, పెద్దూరు సర్కిల్, మార్కెట్‌లో బారికేడ్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.

ఆలియాబేగంకు బెస్ట్ టీచర్ అవార్డు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఇంగ్లీష్ టీచర్‌గా పని చేస్తున్న షేక్ ఆలియా బేగం కడప రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో బెస్ట్ టీచర్ అవార్డు కు ఎంపిక య్యారు.ఈ మేరకు సోమవారం కడప జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ఆలియాబేగంకు సమాచారం అందింది. గత పది సంవత్సరాలు గా ఇంగ్లీష్ సబ్జెక్టు లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆమె చేసిన కృషిని గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. ఈనెల 5న అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కడపలోని జడ్‌పి కార్యాలయంలో రాష్ట్ర మంత్రులు, జడ్‌పి చైర్మన్ పార్ల మెంటు సభ్యులు శాసనసభ్యుల చేతుల మీదుగా ఆలియా బేగం అవార్డు అందుకోనున్నారు. ఆలియాబేగంకు అవార్డు రావడం ఎంఇఒ త్యాగరాజు , కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ సిబ్బంది అభినందించారు.

తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, దేశానికి మంచి పేరు తేవాలని పురపాలక చైర్మన్ వల్లపు వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ వసతి గృహం లో జున్నపాల వరహాల్ వినోద్‌కుమార్ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైఎం సిఎ హైదరాబాద్ సంస్థ, జున్నపాల బాల స్వామి ఫౌండర్ మేనేజింగ్ సమ క్షంలో 300 మంది విద్యార్థులకు దుస్తులను వితరణ చేశారు. ముఖ్య అతి థులుగా వారు మాట్లాడుతూ సేవా దృక్పథం అనేది ప్రతి ఒక్కరిలో ఉండాల న్నారు. ముఖ్యంగా ఈ ట్రస్టు ద్వారా హాస్టల్లో చదువుకునే పేద విద్యా ర్థులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారని తెలిపారు. ముందుగా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, డేవిడ్, సిద్దయ్య, ఎఎస్ డబ్ల్యూ రామాంజ నేయులు, వార్డెన్ విక్టర్, ప్రసాద్, గణేష్ బాబు, కడప జీవన్ కాలేజ్ డైరెక్టర్ హైజాక్ రాజారత్నం, హైజాక్ పద్మాకర్, నల్ల శ్రీనివాసులు ఉన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్‌ఎం

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-నందలూరు

ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలకు పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానో పాధ్యా యురాలు మాధవిలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీలో సోమవారం ఎస్‌జిఎఫ్ వాలీబాల్ జిల్లా జట్టను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి కడప జిల్లా పది నియోజ కవర్గాల నుంచి వచ్చినటువంటి జిల్లా క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిం చారు. అండర్-17 బాలికల జట్టుకు విద్యార్థిని మమత మెయిన్ టీంకు, మరో విద్యార్థిని మేరీ స్టాండ్‌బైగా ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైనవారు ఈ నెలలోనే మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ లో రాష్ట్రస్థాయి ఎస్ జిఎఫ్ వాలీబాల్ పోటీలో పాల్గొంటారని అన్నారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సుస్మిత, పిఇటి జగన్‌లను, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిని అభినందించారు.

క్రైం కార్నర్

కత్తితో దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు

ప్రజాశక్తి- కలకడ

కత్తితో పొడిచి వ్యక్తిని గాయపరిచిన ఇద్దరిపై కేసు నమోదు చేసి నట్లు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. మండలంలోని కోన పంచా యితీ కోనకు చెందిన నాగరాజును అదే గ్రామానికి చెందిన చెంగల నాగయ్య ,చెంగల శ్రీరాములు అనే ఇద్దరు సోదరులు కలిసి కత్తితో పొడిచి గాయపరిచినట్లు నాగరాజు భార్య లక్ష్మీదేవి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చంగలనాగయ్య కుమార్తె గురించి తప్పుగా గ్రామంలో ప్రచారం చేశారనే నెపం తో కోన బస్టాండ్‌లో నాగరాజా ఉన్న సమయంలో చెంగలనాగయ్య దుర్భా షలాడి ఘర్షణకు దిగినట్లు తెలిపారు. గ్రామంలోని కొంతమంది పెద్ద మనుషులు వచ్చి సర్ది చెప్పడంతో ఇంటికి వెళ్లారని తెలిపారు. ఆదివారం రాత్రి 8 గంటల సమ యంలో మరల నాగయ్య ,శ్రీరాములు కలసి నాగరాజు ఇంటికి వెళ్లి ఘర్షణ పడి నాగరాజును నాగయ్య కత్తితో పొడవడంతో రక్త గాయాలు కావడంపై ప్రయి వేట్ వాహనంలో మదనపల్లికి వెళుతుండగా మార్గమధ్యంలో 108 వాహనంలో చికిత్స నిమిత్తం మదనపల్లికి తరలించినట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం తిరుపతి రుయాస్పత్రికి తరలించినట్లు తెలిపారు. నాగరాజు భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగయ్య ,శ్రీరాములపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థిని అదృశ్యంపై..

ప్రజాశక్తి-రామసముద్రం

ఇంటర్ విద్యార్థిని బంధువుల ఇంటికి వచ్చి అదృశ్యమైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ చెంద్రశేఖర్ తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.మొలకల చెరువు మండలం మద్దినాయుని పల్లి పంచాయతీ గడ్డరాజులపల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని మదనపల్లి పట్టణంలో ఓ ప్రయివేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని కాప్పల్లి పంచాయతి బైరాజులపల్లి గ్రామానికి బంధువుల ఇంటికి వచ్చి కనిపించకుండా పోవడంతో విద్యార్థిని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దమండ్యం



మల్లయ్య (ఫైల్ ఫొటో)

మండలంలోని ముసలీకుంట పంచా యతీ చదివేవాండ్లపల్లికి చెందిన దేరింగుల మల్లయ్య గత వారం రోజుల క్రితం గ్రామ సమీ పంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి గాయ పడ్డాడు. గాయపడిన మల్లయ్యను కుటుంబ సభ్యులు తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ పరిస్థితి విష మించడంతో సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతినికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.